
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 184 | కర్నూలు | శుక్రవారం ఆగష్టు 01 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం
### అధికారులతో సమీక్షించనున్న చంద్రబాబు





అమరావతి,జూలై31: రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷-లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷-లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

### స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ
### సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు

న్యూఢిల్లీ,జూలై31( : పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.



స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ-2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు- సమాచారం.

# సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన..



సింగపూర్, జులై 31: సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ పర్యటన కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆయన అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణతోపాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో రోడ్డు రవాణాపై వారితో చర్చించారు. సింగపూర్‌లో ఉపరితల రవాణా మౌలిక వసతుల కల్పనను ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ పర్యవేక్షిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటును ఈ అథారిటీ పర్యవేక్షించనుంది. ఇక సింగపూర్‌లో జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సైతం మంత్రి నారాయణ బృందం సందర్శించింది. ఈ యూనిట్ సింగపూర్‌లోని మొట్టమొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్‌గా పని చేస్తుంది. అంటే.. లైవ్ చికెన్, చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను ఈ బృందం అధ్యాయనం చేసింది. ఇక చికెన్ వ్యర్థాలతో సైతం ఇతర ఉత్పత్తులను ఈ యూనిట్ తయారు చేస్తుంది. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేసే దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం.. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లిన విషయం విదితమే. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందం సమావేశమైంది. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం అయింది.ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం సోదాహరణంగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది. ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సింగపూర్ నుంచి ఏపీకి బయలుదేరి వచ్చారు. ఇంకా మంత్రి నారాయణ ప్రతినిధి బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది.





ఢిల్లీ,జులై 31:ఏపీసీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ విచారణలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అవినీతి కేసులో సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని వ్యాఖ్యానించింది.

# వైఎస్ జగన్ పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత..




నెల్లూరు,జులై31:వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందల మందితో తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రయ త్నించారు. పరిస్థితి అదుపుతప్పే అవకాశం ఉండటంతోపోలీసులు అలర్ట్ అయ్యారు. వైసీపీశ్రేణులనునిలువరించే ప్రయత్నం చేశారు. అయితే,పోలీసులతో వాగ్వాదానికి దిగారు ప్రసన్న కుమార్ రెడ్డి. మహిళా డీఎస్పీ సింధుపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు.. లాఠీలు చుపుతూ వైసీపీ మూకలను తరిమేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. ఆర్ అండ్ బీ బంగ్లా దగ్గర రోడుపై బైఠాయించారు. తమ అనుచరులందరినీ రమ్మంటూ ఫోన్లలో సందేశాలు పంపించారు. భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు.. రప్పా రప్పా అంటూ భయానకంగా నినాదాలు చేశారు. దీంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గందరగోళం, ఉద్రిక్తత నెలకొంది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ట్రాఫిక్‌కి ఆటంకం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు.. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు రోడ్డు ప్రయాణంలో జగన్ ఎక్కడంటే అక్కడే కాన్వాయ్ ఆపుతూ అభివాదాలు చేసుకుంటూ వెళ్లారు. శ్రీనివాసులరెడ్డి బొమ్మ సెంటర్ వద్ద జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు పోలీసులను నెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది.కాగా, పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ జగన్ గురువారం నాడు ములాఖత్ అయ్యారు. జైలు నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడైన ప్రసన్నకుమార్ రెడ్డిని జగన్ పరామర్శించారు. ఇదిలాఉంటే.. జగన్ రాక సందర్భంగా భారీగా జనసమీకరణ చేశారు వైసీపీ నేతలు. జనసమీకరణ కోసం రూ. 3 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. జన సమీకరణ కోసం లిక్కర్, క్వార్ట్జ్ స్కాముల ద్వారా సంపాదించిన డబ్బునే వారు వినియోగించారని నెల్లూరులో బిగ్ టాక్ నడుస్తోంది

# మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం





విజయవాడ, జులై 31: మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది.బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది .మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు.ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# సంపాదకీయం

## ట్రంప్ అన్నంతా పనిచేసేశాడు

ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు.ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు.డోనల్ట్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు.ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు."భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది" అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు."ఇవన్ని అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.ట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు.ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎమో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయ, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఇండియా యుఎస్ ప్రకటించిన 25% ట్యారీఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు.విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి.10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు.అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి.కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి.అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు.భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు. ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు. ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది" అని విమర్శించారు.'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు" అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను ఒత్తిడికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది.

# కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి ని కలిసిన ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర్ రెడ్డి,





ఎమ్మిగనూర్ జులై,31 (శ్రీ చక్ర): కర్నూలు నుండి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కారికి ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ రహదారి విస్తరణ పనులు ప్రారంభించడంతో వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు,బళ్లారి, పత్తికొండ పంటి ప్రధాన కేంద్రాలను కలుపుకొని పోతుందని తెలిపారు.ప్రస్తుతం ఈ రహదారి పూర్తిగా దుర్భర పరిస్థితుల్లో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు పూర్తిగా ఆటంకం కలగడమే కాక అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలిపారు.ఈ రహదారిని జాతీయ రహదారి స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుందన్నారు. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారు.దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ఎమ్మెల్యే వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు, కర్నూలు ఎంపీ నాగరాజు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కలిసి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కారికి ఒక వినతి పత్రాన్ని ప్రజలకు చేకూర్చే సకల సౌకర్యాలను, ప్రజలకు అన్ని విధాలుగా లబ్ధి చేకూర్చే విధంగా సకల సౌకర్యాలను ప్రజలకు అన్ని విధాలుగా లబ్ధి చేకూర్చే విధంగా సకల సౌకర్యాలను కల్పించేటట్లు ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గ లా ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా ఒక వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి వెంటనే స్పందించిన కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కారి త్వరలోనే కర్నూలు నుండి ఎమ్మిగనూరుకు జాతీయ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపడుతామని వారికి హామీ ఇవ్వడం జరిగినది.

## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం





కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): నగరపాలకలో పదవీ విరమణ పొందిన టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సినియర్ అసిస్టెంట్ సాదిక్ హుస్సేన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆంజనేయులు గౌడ్‌లను మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ్ సన్మానించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించి, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ ఇశ్రాయేలు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, కుమార్, కార్పొరేటర్లు విక్రమసింహా రెడ్డి, సాంబశివరావు, లక్ష్మికాంత్ రెడ్డి, క్రిష్ణకాంత్, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు కూటమి సర్కార్,





ఎమ్మిగనూరు, జూలై,31 ( శ్రీ చక్ర):- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాబు ష్యూరిటీ ? మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ బోయ సోమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అధికారానికి ఆశపడి చంద్రబాబు నాయుడు ప్రజలకు వందల హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా మోసం చేసిన పూర్వాపరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు జన్మహక్కులా మారిందని, ఆయనను మోసానికి బ్రాండ్ అంబాసిడర్ అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదని విమర్శించారు. వైకాపా నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గుర్తు చేసి వాటి అమలులో ఎదురైన మోసాన్ని ప్రజలకు క్లుప్తంగా వివరించాలని తెలిపారు.ప్రతి ఇంటి వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి, కుటుంబాలకు తలపెట్టిన నష్టాన్ని వివరించారు. పింఛన్లు, రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందకపోవడమే కాకుండా, కొత్త పింఛన్లు ఇవ్వకపోవడాన్ని వైకాపా నేతలు తీవ్రంగా విమర్శించారు.రెడ్‌బుక్ పేరిట వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులు పెట్టడం మాత్రం గట్టిగానే కొనసాగుతుందని తెలిపారు.ఏడాదిలోనే రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న అభ్యుదయ మార్గాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. చివరి ?ళి7:14 ఖఅ, 7/31/2025రి +91 97038 60909: చివరి వరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ కార్యదర్శి గుర్వ మాభాష,జెరుబండి రఘువీర, కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,25వ వార్డు ఇంచార్జ్ జి. శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తాం

-- వైసిపి నాయకులు యూరియా ఎరువుల పై దుష్ప్రచారం చేయడం సరికాదు

-- మంచాల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎన్.రామకృష్ణారెడ్డి






మంత్రాలయం , జూలై 31,(శ్రీచక్ర) : వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని మంచాల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎన్. రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని మంచాల వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో అధ్యక్షులు గా ప్రమాణం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. సొసైటీ డైరెక్టర్లు గా మంత్రాలయం గ్రామానికి చెందిన డిసి తిమ్మప్ప , చెట్నేహాళ్ళి గ్రామానికి చెందిన చాపల నాగేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను మంత్రాలయం మంచాల సొసైటీ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ,మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. సొసైటీ తరపున సకాలంలో రైతులకు రుణాలు అందజేస్తామన్నారు. వర్గాలకు ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లో వైసీపీ నాయకులు యూరియా ఎరువుల పై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి రైతుకు యూరియా ఎరువులు అందజేస్తామన్నారు.అనంతరం సొసైటీ సహకార పరపతి సంఘం చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి కి టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ,శాలువలు కప్పి పూలమాలలతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి , ఎన్.రాజరెడ్డి , ఎంపిటిసి బోయ వెంకటేష్, టిడిపి సీనియర్ నాయకుల ఎస్ఎం గోపాల్ రెడ్డి చావిడి వెంకటేష్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , అర్లబండ సొసైటీ చైర్మన్ నాగినేని అయ్యన్న , ఎల్ఎల్సీ డిసి4 వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర , మంత్రాలయం టిడిపి నాయకులు , కమ్మరి నరసింహులు , రాఘవేంద్ర అశోక్ రెడ్డి ,హై స్కూల్ చైర్మన్ నరసింహులు , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాలవడిలో వైభవంగా ముగిసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు,



పెద్దకడుబూరు జూలై, 31 (శ్రీ చక్ర): పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో గత రెండు రోజుల నుండి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మాల్లో భాగంగా గత రెండు రోజుల నుండి బ్రాహ్మణుల చేత "ఓం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, కుంకుమార్చన, ధూప, దీప నైవేద్యాలతో, మహా మం గళారతులతో తెల్లవారుజామున 5 గంటలకు వాల్మీకి విగ్రహ ప్రతిష్టను బ్రాహ్మ ణుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని వాల్మీకి కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని వాల్మీకి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్ర మానికి టిడిపి, వైకాపా, జనసేన నియోజకవర్గాల పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మానికి జాలవడి గ్రామంలోని ప్రజలందరూ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తుంగభద్ర నది ప్రవాహాన్ని పరిశీలించిన డిఎస్పీ భార్గవి



మంత్రాలయంజూలై 31,(శ్రీచక్ర) తుంగభద్ర నది ప్రవాహాన్ని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి పరిశీలించారు. గురువారం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వెనక ఉన్న తుంగభద్ర నదిలో ఘాట్ వద్ద కట్టిన బారీకేడ్లను చూశారు. ఆగస్టు 08 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు శ్రీ మఠం లో జరుగనున్న శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదాలుజరగకుండా తగిన జాగ్రత్తలు భద్రత కల్పించాలని సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ కు సూచించారు. సుమారు30కిపైగాసెక్యూరిటీ పాయింట్స్ ను ఎక్కడ ఏ ప్రదేశాలలో ఉన్న విషయం అడిగి తెలుసుకున్నారు. భక్తులు నదిలోకి వెళ్ళకుండా నదీ తీరం వెంబడి బారికేడ్లు ఏర్పాటు చేసెలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిర్మాణపు వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' పేరు తెద్దాం**
**ప్రతి సచివాలయ పరిధిలో పర్యవేక్షక బృందం**
**పారిశుద్ధ్య నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి**
**డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలి**





కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): నగరంలో వ్యర్థాల నిర్వహణ (సి ఀ డి వేస్టేజ్) కు తీసుకొచ్చిన నూతన విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్' పేరు తీసుకొద్దామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుండి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని, దీనిని అధికారులు, సిబ్బంది సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. వ్యర్థాల సేకరణకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి, ట్రాక్టర్‌కి రూ.500/- టిప్పర్‌కి రూ.1,000/- చొప్పున యజమానులు రవాణ చార్జీలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీటి కోసం ప్రత్యేక నెంబర్ ఏర్పాటు చేస్తామని, ఈ విధానం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు కార్యదర్శులు బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో సి ఀ డి వేస్టేజ్ నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు. త్వరలో వార్డులకు నోడల్ అధికారులను నియమిస్తామని, వారి ద్వారా వార్డుల్లో అన్ని పనులను పర్యవేక్షించేలా చర్యలను తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలని ఆదేశించారు. నగర ప్రజలు ఈ విధానానికి సహకరించాలని, క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


## పదవి వీరమణ పొందిన ఎఆర్ ఎస్సై ను సన్మానించిన ..... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆర్మడు రిజర్వుడు హెడ్ క్వార్టర్ లో పని చేస్తూ గురువారం పదవి వీరమణ పొందిన ఎఆర్ ఎస్సై సయ్యద్ ఇస్మాయిల్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లోశాలువ,పూలమాలతోసత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబంతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, ఆర్ ఐ నారాయణ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో ఆగస్టు 7వ తేదీన ఉద్యోగ మేళపోస్టర్లు ఆవిష్కరించిన డోన్ ఎమ్మెల్యే

కోట్ల డోన్, జూలై 31 (శ్రీచక్ర): డోన్ పట్టణంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించబోయే ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్లను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత యువతలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ సహకారంతో ఈ ఉద్యోగ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రముఖ ప్రైవేట్ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నాయని, అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయని చెప్పారు. ఈ ఉద్యోగ మేళా ద్వారా డోన్ నియోజకవర్గంలోని యువతకు తమ ప్రతిభను చూపించుకునే అవకాశమే కాకుండా, నేరుగా రిక్రూటర్ల ముందే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసే అవకాశం ఉందని ఎమ్మెల్యే వివరించారు. అలాగే, ఉద్యోగాల గురించి ఆసక్తి కలిగిన అభ్యర్థులు అర్హత పత్రాలు, బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మొదలైనవితో సహా మేళాలో పాల్గొనాలని కోరారు. ఈ అవకాశాన్ని స్థానిక యువత తప్పకుండా విని యోగిం చుకో వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు



# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మే 30 వ తేది నుండి జూలై 30 వ తేది వరకు 870 దరఖాస్తులు రాగా 858 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన 12 దరఖాస్తులకు కూడా గడువు లోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 10, కర్మాగారాల విభాగానికిసంబంధించి 1,భూగర్భ జల శాఖ కు సంబంధించి 1 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మకు సంబంధించి 1234 దరఖాస్తులు మంజూరు కాగా ఇందులో 989 యూనిట్లకు రుణాలు మంజూరు అయ్యాయని, మిగిలిన వాటికి కూడా రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు... ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన విధంగానే ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. వచ్చే సమావేశం నుండి దరఖాస్తులు పెండింగ్ ఉన్న బ్యాంకర్లు కూడా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు. ఉత్పత్తి లోకి వచ్చిన కొత్త పరిశ్రమలు ప్రభుత్వానికి ఇచ్చిన హామీ ప్రకారం ఉ ద్యోగాలు ఇస్తున్నారా, స్థానికులకు ఎంతమందికి ఇచ్చారు అని వెరిఫై చేసి వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఐఐసి జెడ్ఎం, పరిశ్రమల శాఖ జిఎం లను ఆదేశించారు..అదే విధంగా ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో అనుమతులు మంజూరు చేసిన పరిశ్రమలు నిబంధనల ప్రకారం కాలుష్య నివారణ, సేఫ్టీ మెజర్స్, తదితర చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. అలాగే ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ప్లాట్లు కేటాయించిన వారికి పరిశ్రమల ఏర్పాటులో ఆర్థిక సమస్యలు ఉన్నట్లయితే, వారికి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసి జడ్ఎం, డి ఐ సి జిఎం, ఎల్ డి ఎం లను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు నీటిసరఫరాచేసేందుకు తగినచర్యలుతీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ర్యాంప్ ప్రోగ్రామ్ (ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0) 2024 – 29 గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, అలాగేపీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా సచివాలయ సిబ్బంది వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ×రూ 26 లక్షల 22 వేల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 12 క్లెయిమ్ లకు రూ.26 లక్షల 22 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 12 క్లెయిమ్స్ కు రూ. 26,22,398/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు.కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 10, ఎస్సీ లకు 2, మొత్తంగా 12 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు..సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పి 4 విధానంలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): పి 4 విధానంలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పి 4 విధానం పై పరిశ్రమల యాజమాన్యాలు, ఇండస్ట్రియల్ అసోసియేషన్ ల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి 4 విధానంలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములయి, అత్యంత పేదలుగా గుర్తించబడిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని, వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అవసరాలను బట్టి సహాయం అందించవచ్చని, కుటుంబాలను దత్తత తీసుకోవచ్చని, అలాగే సి ఎస్ ఆర్ కింద వెసులుబాటును చేసుకొని ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించవచ్చని వివరించారు. పేదలను ఆదుకునేందుకు ఆయా పరిశ్రమలు యజమానులు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిశ్రమల యాజమాన్యాలు స్పందిస్తూ పరిశ్రమల పరిసరాలలో ఉన్న మండలాలు, గ్రామాలలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు..జైరాజ్ ఇస్పాత్, టీజీవి ఇండస్ట్రీస్, రాయలసీమ ఆల్కలీస్, రాజ్ ఇండస్ట్రీస్, కెప్టెన్ పాలీ ప్లాస్ట్, సీగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్, దామోదర్ ఆయిల్స్, యూనివర్సల్ హోమ్ ప్రొడక్ట్స్, ప్రీమా పాలిస్టర్ తదితర పరిశ్రమల ప్రతినిధులు తమ సమ్మతిని తెలియజేశారు. సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఏడి భారతి, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళల భద్రతకు శక్తి యాప్,వాట్సప్ సేవలపై అవగాహన

**మహిళల భద్రత కోసం ...శక్తి యాప్,**
**శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111**






కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై , గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , ఇతర ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. బాల, బాలికలకు గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా బ్యాడ్ టచ్ చేస్తే వెంటనే గురువులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉ ంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు ఎూఎూ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. డయల్ – 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు

## భారత్ కి సంతాన్ కార్యక్రమానికి ఎన్నికైన కూచిపూడి విద్యార్థులను అభినందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, జూలై 31 (శ్రీచక్ర): నేషనల్ యూత్ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న భారత్ కి సంతాన్ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచి ఎంపికైన టీజీవి ఫైన్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కూచిపూడి విద్యార్థినులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, భారత్ కి సంతాన్ కార్యక్రమానికి దక్షిణ భారతదేశం నుంచి మొత్తం 14 మందిని ఎంపిక చేయగా అందులో కర్నూల్ నగరానికి చెందిన ముగ్గురు అమ్మాయిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఎన్నిక కావడం మన కర్నూలు జిల్లాకే గర్వకారణం అని అన్నారు. భారత్ కి సంతాన్ కార్యక్రమానికి ఎన్నికైన మీరు నేషనల్ యూత్ ప్రోగ్రాం వారు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశంలో ఉన్న వివిధ భాషలు వాటి సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మీరు ఇప్పటికే కేరళ రాష్ట్రంలో ఉన్న తిరుచూరులో శిక్షణ పొంది రావడం అభినందనీయమన్నారు. అలాగే టీజీవి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కేవీ భార్గవ్ కుమార్ 14 దేశాలతో కూడిన సౌత్ ఏసియా సమైక్యత సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక కావడం అభినందనీయమని టీజీ వెంకటేష్ అన్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టువరి భారత్ కి సంతాన్ కార్యక్రమ నిర్వాహకుడిగా, అలాగే శిక్షకుడిగా ఎన్నిక కావడం మన జిల్లాకే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి భార్గవ్ కుమార్ ను అలాగే భారత్ కి సంతానం కార్యక్రమానికి ఎన్నికైన కూచిపూడి విద్యార్థులు లిఖిత, సత్యశ్రీ, మధుహాసిక లను టీజీ వెంకటేష్ అభినందించారు.



## కల్లుదేవకుంట సహాకార సంఘం అధ్యక్షురాలు ప్రమాణ స్వీకారం

మంత్రాలయం , జూలై 31,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట సహాకార సంఘం అధ్యక్షురాలు గా వగరూర్ రాఘమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం కల్లుదేవకుంట సహాకార సంఘం కార్యాలయంలో మంచాల సింగిల్ విండో చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి , రాజారెడ్డి, టీడీపీ కార్యకర్తలు సమక్షంలో చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లు గా మాలపల్లి గ్రామానికి చెందిన ఆర్ లక్ష్మయ్య , కల్లుదేవకుంట గ్రామానికి చెందిన కురువ భీమయ్య లు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నామీద నమ్మకం తో నన్ను కల్లుదేవకుంట సహాకార సంఘం చైర్మన్ గా ఎంపిక చేసిన మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు సంక్షేమానికి తన వంత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ డైరెక్టర్లు డిసి తిమ్మప్ప , చెట్నేహాళ్ళి చాపల నాగేష్ , టీడీపీ నాయకులు ఎస్ఎం గోపాల్ రెడ్డి , చావిడి వెంకటేష్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య ,ఎల్లెల్సీ డీసి-4వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర , వగరూర్ నాయకులు వీరారెడ్డి, గోపాల్ , మంత్రాలయం నాయకులు రాఘవేంద్ర , శివ కుమార్ , మండల నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా

## మంత్రి ఆనం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

## హాజరుకానున్న జాతీయస్థాయి కంపెనీలు

ఆత్మకూరు, జూలై 31 . శ్రీ చక్ర.మెట్టప్రాంత యువత ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆగస్టు 1వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్‌మేళాను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొననున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో ?లరెండురోజుల పాటు జరగనున్న ఈ జాబ్‌మేళాలో తొలిరోజు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, రెండోరోజు అభ్యర్థుల అర్హతల మేరకు స్పాట్‌లో నియామకపత్రాలను ఆయా కంపెనీలు అందజేస్తాయి. సుమారు వంద వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొననున్నాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా జాబ్‌మేళాకు హాజరవుతున్నాయి. ఇప్పటికే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు ఆర్డీవో పావని, అధికారులు ఆత్మకూరు సమీపంలోని ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యను పూర్తి చేసుకుని ఖాళీగా ఉన్న అభ్యర్థుల జాబితాను తయారుచేసి వారందరూ జాబ్‌మేళాకు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా జాబ్‌మేళాకు హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. జాబ్‌మేళా ఏర్పాట్లపై పలుసార్లుమంత్రిఆనంరామనారాయణరెడ్డిఅధికారులతోసమీక్షలు నిర్వహించి అన్నీతానై ఏర్పాట్లను చకచకా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి రవాణా సౌకర్యాలతో పాటు అన్ని సదుపాయాలు సమకూర్చారు.ఒక్కఆత్మకూరునియోజకవర్గమే కాకుండా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

# తహశీల్దారుగా జయారాములు సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే ఆదిమూలం,ఆర్.డి.ఓ భానుప్రకాష్ వెల్లడి


## నారాయణవనం తహశీల్దారుకు ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



నారాయణవనం,జూలై 31(శ్రీచక్ర):నారాయణవనం తహశీల్దారుగా ఎం.జయారాములు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం,శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భానుప్రకాష్ కొనియాడారు.గురువారం సాయంత్రం నారాయణవనం సిద్దార్థ కళాశాల సెమినార్ హాల్ లో తహశీల్దారు ఎం.జయారాములు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,ఆర్డీఓ భాను ప్రకాష్ లు ముఖ్య అతిథిగా పాల్గొని తహశీల్దారు ఎం.జయారాములు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీవైఈఓ ప్రభాకర్ రాజు,తహశీల్దారులు,రెవిన్యూ అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# రామచంద్రపురం ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు

## మంత్రి క్యాంపు కార్యాలయంలో నెలలో ఒకరోజు లీగల్ సెల్



రామచంద్రపురం, జూలై 31( శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు ఇకనుంచి ఉచితంగా న్యాయ సలహాలు, సూచనలు అందించేం దుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవ తీసుకున్నారు. ప్రముఖ న్యాయవాది లకాని పద్మ కమల కుమారి ఆధ్వర్యంలో గురువారం లీగల్ సెల్ కమిటీ (న్యాయవాదుల బృందం) మంత్రి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ న్యాయవా దులతో పలు అంశాలపై చర్చించారు. నెలలో ఒకరోజు శని లేక ఆదివారాల్లో సమయం కేటాయించి లీగల్ సెల్ బృందం రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలు, సూచనలు ఇవ్వాలని నిర్ణయించారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే మంత్రి క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే లీగల్ కమిటీ వారికి న్యాయ సహాయం అందిస్తారు. అనంతరం న్యాయవాదులబృందంమంత్రితండ్రి సత్యం ని కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో జుత్తుక నాగేశ్వరరావు, వాసు, శర్మ, రామకృష్ణారెడ్డి, నిమ్మగడ్డ విజయ్, గోవిందాచార్యులు, గోపి,రవి, దొమ్మలపాటి సత్యనారాయణ తదితర న్యాయవాదులు ఉన్నారు.

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## టిడ్కో గృహాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు





రామచంద్రపురం, జూలై 31( శ్రీచక్ర)ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురం పట్టణంలో ఒకటో వార్డులో ఉన్న టిడ్కో గృహ సముదాయంలో అధికారులతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిట్కో గృహాల్లో ఉన్న సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని అన్నారు. అంతిమంగా ప్రజలు ఇబ్బందులు పడకూడదనే నినాదంతో వివిధ శాఖల అధికారులు పని చేయాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరగా మంచినీరు అందించాలన్నారు. అలాగే గృహ సముదాయాల్లో పారిశుధ్య పనులు, స్లాబ్ లీకేజీ పనులు, వాటర్ పైప్ లైన్లు తక్షణమే సరిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయంలో రేషన్ షాప్ పాయింట్ ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది కొరత ఉంటే తాత్కాలిక పద్ధతిన నియమించుకునే అవకాశం చూడాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గతంలో 1088 టిడ్కో గృహాలు నిర్మించి ఇచ్చామన్నారు. ప్రస్తుతం మూడో విడత కింద 960 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని త్వరలోనే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక తప్పిదాలు వల్ల రాష్ట్రం అధోగతి పాలైంది అన్నారు. వైసిపి 10 లక్షల కోట్ల మేర అప్పులు పాలు చేసి, రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కమీషన్లకు కక్కుర్తి పడి పరిశ్రమంలు ఇతర ప్రాంతాలకు తరలిపోయేలా అడ్డుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ ల కృషితో ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, త ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం పార్కులను ఆధునికరించి ఆహ్లాదకరమైన వాతావరణము కలిగిస్తామన్నారు. మంత్రి తండ్రి సత్యం మాట్లాడుతూ గృహాల కోసం రుణాలు తీసుకుని ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారుల పక్షాన సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లేలా మంత్రి సుభాష్ కు ప్రజల పక్షాన విన్నవించామని త్వరలోనే సమస్యకు ఒక పరిష్కారం లభించ నుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, టిట్కో ఎస్ ఈ శేషగిరి, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎమ్మెస్ ఓ, సి ఎల్ టి సి బిందు, రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పట్టణ అధ్యక్షులు శివ, వార్డు కౌన్సిలర్, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, గరికపాటి సూర్యనారాయణ పలువురు కూటమి పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలనకు అందరం కృషి చేద్దాం

## పౌరహక్కుల దినోత్సవం లో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశం





సత్యవేడు,జూలై 31(శ్రీచక్ర):జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు మదనంబేడు ఎస్ సి కాలనీ లో పౌరహక్కుల దినోత్సవంను తహసీల్దార్ సూచనల మేరకు డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని,వాటి పరిష్కారం కొఱకు చర్యలు తీసుకుంటారు.ప్రభుత్వ పథకాలు అమలులో వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు.డివిజనల్ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ సభ్యుడు గుత్తి త్యాగరాజు పౌర హక్కుల దినోత్సవం సమావేశంకు హాజరై,పౌరుల,హక్కులు బాధ్యతలు గురించి వివరించారు.ప్రజల సమస్యలు పట్ల చర్చించారు.ఇంటింటికి చెత్త సేకరణ జరపాలని కోరారు.సాటి మానవులను గౌరవించడం మన సంప్రదాయమని చెప్పిన బి ఆర్ అంబేద్కర్,జగజ్జీవన్ రావ్ వంటి మహాత్ముల అడుగుజాడల్లో నడచుకుంటానని,కార్యక్రమంకు హాజరైన వారిచే అంటరానితనం నిర్మూలన కృషికి ప్రతిజ్ఞ చేయించారు.సీజనల్ వ్యాధులు,బాల్య వివాహాల మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో వినోద్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ డిఆర్ మూర్తి,వీఆర్ఏ మునిశేఖర్, గ్రామస్తులు,రాబర్ట్,జాన్,జడమ్మ, సుబ్రహ్మణ్యం,రాజేంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కాజులూరు, జూలై 31( శ్రీచక్ర)శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 33/11 కే వీ గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కే వీ ఆర్యవటం ఎస్ఎస్ హెచ్ క్యూ ఫీడర్ పరిధి లో గల ఏరియాల్లో గల ఆర్యవటం , గొల్లపాలెం, గ్రామాల గృహ విద్యుత్ మరియు 11 కేవీ ఆంధ్రంగి ఫీడర్ పరిధి లోగల పెద్దాపురప్పడు, విజయరాయుడుపాలెం , జగన్నాథగిరి ,పెనుమళ్ళ,అంద్రనీగి ,తనుమళ్ళ ,పెదపాటి గరువు మరియు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లో గల కాజులూరు ,ఐతపూడి, తిప్పరాజుపాలెం , శీల , ఒంటితాడి , గ్రామాల్లో గల గృహ విద్యుత్ వినియోగ దారులకు, ఆక్వా మరియు ఇండస్ట్రియల్ ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్ లో భాగంగా సప్లై నిలిపివేస్తారని విద్యుత్ వినియోగదారులు అందరూ విషయం గ్రహించి సహకరించాలని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో పదవీ విరమణ పొందిన గోరేకర్ శంకర్ కు సన్మానం







కొమరంభీం, జూలై 31 (శ్రీచక్ర): ఆసిఫాబాద్ జిల్లాలోని కొమరం భీం, వాంకిడి మండలంలోని చిచ్చుపల్లి ఎం. పి. పి. ఎస్. పాఠశాలలో గోరెకర్ శంకర్ గురువారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం విశిష్ట అతిథిగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డాక్టర్ సాప పండరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి మండలం, చిచ్చుపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,ఈ రోజు పదవి విరమణ పొందడం ఎంతో విచారకరమని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే, సామాజిక సేవలో ముందున్న వ్యక్తి గోరేకర్ శంకర్ గారు అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేశారని కొనియాడారు. ఎంతో కష్టపడి 1986 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మీా సుదీర్ఘ ప్రయాణంలో ఎంతో మంది విద్యార్థులకు ఉ న్నత శిఖరాలకు చేర్చిన మహానీయుడని, పేద పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు తన సొంత డబ్బులతో అందించిన మహనీయుడు అని కొనియాడారు. ఆధ్యాత్మిక మందిరాలకు వారి వంతుగా ఆర్థిక సహకారాన్ని అందించడం, ఇలా వారి సేవలను మాటల రూపంలో వర్ణించలేమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "మత్తు పదార్థాలకు యువత జీవితం చిత్తు " అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివచరణ్ మాట్లాడుతూ ఏస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ సాప పండరి మా మండలంకు రావడం, యువతకు వ్యసనాలపై అవగాహన కల్పించడం, బహుమతులు అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి ప్రధానోపాధ్యాయులు నటరాజ్, చిచ్చుపల్లి ఏం.పి.పి.ఏస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు గోరేకర్ జయరాం, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ని కలిసిన చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి

కోట జూలై 31 (శ్రీ చక్ర): నెల్లూరు లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తో ములాఖాత్, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లను పరామర్శల నేపథ్యంలో గురువారం నెల్లూరు కు విచ్చేసిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా కోట మండలం చెందోడు పంచాయతీ పంచాయతీ, అదేవిదంగా గూడూరు నియోజకవర్గం యువజన నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చిన కూడా అలాంటి జన సమూహంలో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి సెల్ఫి తీసుకున్నారు. అనంతరం చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వైపు పయనించే ప్రజలును ఆపలేరని తెలిపారు.జల్లాలు వ్యాప్తంగా పోలీసులును బందోబస్తుగా పెట్టిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు.అంతేకాకుండా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై పోలీసు లు దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఏదేమైనా నాడిని ఎవ్వరూ మార్చలేరని చెప్పారు.



# ఎమ్ ఈ ఓ 1 గా బాధ్యతలు చేపట్టిన శిరీష



కోట జూలై 31 (శ్రీ చక్ర) : కోట మండలంలోని స్థానిక ఎమ్ ఈ ఓ కార్యాలయంలో నూతనంగా ఎమ్ ఈ ఓ 1 గాశిరీష బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎమ్ఈ ఓదారా.మస్తానయ్య,తదితర సిబ్బంది ఆమెకు పూలమాలు,శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు.ఈ నేపథ్యంలో గురువారం పెళ్లకూరు హై స్కూల్ నుండి కోట ఎంఈఓ కార్యాలయానికి ఎంఈఓ 1 గా రావడం జరిగింది.అదేవిధంగా ఇప్పటివరకు కోట లో ఇంచార్జి ఎమ్ ఈ ఓ1 గా విధులు నిర్వహించిన శైలజ ఓజిలి మండలానికి వెళ్లడంజరిగిందనిఎంఈఓ2దారా.మస్తానయ్య తెలియజేశారు.అదేవిధంగా కోట మండలంలోని ఏఎస్ పురం లోని మండల ప్రజా పరిషత్ స్కూల్ ను తనిఖీ చేసి విద్యార్థులు యొక్క స్థితిగతులను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.

# లిక్కర్ కేసు...నెక్స్ట్ అరెస్టులేనా



విజయవాడ, జూలై 31,లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు.ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమిషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్స్ట్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు.వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలురాబట్టాల్సిఉందని అంటు న్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్స్ట్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

# వడివడిగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు

ఒంగోలు, జూలై 31, ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణం దాదాపు పూర్తయింది. దర్శి రైల్వే స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాదిలోనే ఈ స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయనుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై వెళ్లడం సులువు అవుతుంది. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనుంది.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన రైల్వే లైన్ నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యాయి. హైదరాబాద్ వైపు నుంచి ఏపీకి కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్నాయి. కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణ పనులు ప్రస్తుతం ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. అలాగే రైల్వే స్టేషన్‌ల పనులు చేపట్టారు. ఈ మార్గంలో దర్శి రైల్వే స్టేషన్ పనులు దాదాపుగా పూర్తికాగా.. మెయిన్ రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. లూప్‌లైన్ మూడు ట్రాక్ పనులు కూడా ముగింపులో ఉన్నాయి. ప్రస్తుతం దర్శి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్‌తో పాటుగా ప్రయాణికులు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, తాగునీరు కోసం ఏర్పాట్లు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులకు సంబంధించి గెస్ట్ హౌస్, సిగ్నల్ ఆఫీస్ పనులు ముగించారు.దర్శి రైల్వే స్టేషన్ బయట, లోపల లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.. స్టేషన్ బయట గ్రీనరీ ఉండేలా చక్కగా మొక్కలు నాటారు. 90శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనుల్ని త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. ఇప్పటికే ప్యాసింజర్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించామని.. ఈ ఏడాదిలో దర్శి రైల్వే స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై వెళ్లాలంటే మూడు రైలు మార్గాలు ఉన్నాయి. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే కనుక.. హైదరాబాద్ వైపు నుంచి తిరుపతి, చెన్నై వైపు చాలా త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు 309 కిలోమీటర్లు ఉన్న ఈ రైల్వే లైన్ పనుల్ని ఐదు దశలుగా చేపట్టేందుకు ప్లాన్ చేశారు. ప్రకాశం జిల్లాలో మూడు, నాలుగు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ ట్రాక్ నిర్మాణం ప్రకాశం జిల్లాలోని పొదిలి సమీపంలో గార్లపేట వరకు (145 కిలోమీటర్లు) వరకు దాదాపుగా పూర్తయ్యింది.. కేవలం 200 మీటర్లు మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం కనిగిరి వైపుగా ట్రాక్ నిర్మాణ పనులు వేగవంతం చేశారు. అలాగే పొదిలి, గార్లపేట, కనిగిరి, గౌతువారిపల్లి రైల్వే స్టేషన్ పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి.పేరంగుడిపల్లి దగ్గర ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన బ్రిడ్జి నిర్మాణం మాత్రం.. నేషనల్ హైవే పనులు పూర్తయ్యాకే చేపడతాము అంటున్నారు. ఇక కనిగిరి నుంచి పామూరు మధ్యలో రైల్వే లైన్ పనుల కోసం టెండర్ల పూర్తి చేశారు.. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్ కోసం పశ్చిమ ప్రకాశం జిల్లావాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతానికి చెందినవారు ఈ రైల్వే లైన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఏడాదిన్నరగా ఈ రైల్వే లైన్ పనులు వేగవంతం చేశారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేసి పనుల్ని మరింత వేగవంతం చేశారు. అన్ని కుదిరితే ఈ ఏడాది దర్శి, పొదిలి మీదుగా కనిగిరి వరకు రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు.

# కియాతో ఎమ్మెల్యే కయ్యం...

అనంతపురం, జూలై 31,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని సార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మంత్రుల్లో మార్పు రావడం లేదు. అందులో తొలిసారి మంత్రులుగా అయిన వారు మరీ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మొదటి సారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకుని లక్కుతో కేబినెట్ లో సామాజికవర్గం కోణంలో చోటు దక్కించుకున్న వారి అనుచరులు రెచ్చిపోతున్నారు. చివరకు చంద్రబాబు 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనకబడిన ప్రాంతమైన రాయలసీమకు తెచ్చిన కియా పరిశ్రమపై కూడా బెదిరింపులకు దిగుతున్నారు. చంద్రబాబుకు ఈ విషయం తెలిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని తెలిసినా లెక్కచేయడం లేదు. కనీసం మంత్రి తన అనుచరులను కూడాకట్టడి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారా? అన్నది ఇప్పుడు టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. మొదటి సారి గెలిచినా... పెనుకొండ నియోజకవర్గం నుంచి సవిత మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అయిన వెంటనే లక్కు కలసి వచ్చి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయ్యారు. ఇటీవల మంత్రి సవితకు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో భావనతోనే వీరితో పాటు మంత్రి అనుచరులు కూడా రెచ్చిపోతున్నారని విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అనచరులు చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహస్తున్నారు. అణిగి మణిగి ఉండాల్సిన అమాత్యురాలు తన అధికారంతో అధికారుల చేత పనులు చేయించుకోవాల్సిన మంత్రి సవిత దురుసు ప్రవర్తన పార్టీకి ఇబ్బంది కరంగా మారింది. పెనుకొండ తహాశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. గతంలో జరిగిన ఈ ఘటనపై చంద్రబాబు హెచ్చరించినా మార్పు రాలేదు కియా అనుబంధ పరిశ్రమలో... తాజాగా అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా అనుబంధ పరిశ్రమల దగ్గర మంత్రి సవిత అనుచరుల దౌర్జన్యానికి దిగడం కూడా చర్చనీయాంశమైంది. కియాలో చేపట్టే అన్ని కాంట్రాక్టు పనులు తమకే ఇవ్వాలని మంత్రి సవిత అనుచరులు బెదిరింపులకు దిగడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ నియోజకవర్గం అమ్మవారిపల్లి దగ్గర ఘటన జరిగింది. కియా అనుబంధ పరిశ్రమల సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి దిగిన మంత్రి సవిత అనుచరులు చివరకు దానిని కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్లు లాక్కున్నారు. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో టీడీపీ నేతలే పార్టీ కేంద్ర కార్యాలయానికి వీడియోలు పంపినట్లు తెలిసింది. కేబినెట్ లో మార్పులుంటాయని, జాగ్రత్తగా ఉండాలని ఇటీవలమంత్రి వర్గం సమావేశంలో చంద్రబాబు చేసిన హెచ్చరికలు కూడా సీమ తమ్ముళ్లలో పనిచేయడం లేదన్నకామెంట్స్ వినపడుతున్నాయి.

# అమరావతిలో గోపిచంద్ అకాడమి

విజయవాడ, జూలై 31,ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమి కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చనే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చనే దానిపై చర్చించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ద్వారా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అండ్ అథ్లెట్ డెవలప్‌మెంట్ గురించి విలువైన సమాచారం అందిందంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ కనిపించడం.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన నేపథ్యంలో అమరావతిలో త్వరలోనే గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాట్లు మొదలవుతాయనే వార్తలు వస్తున్నాయి

# గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం

అశ్వారావుపేట,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతుంది. రాత్రంతా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో తెల్లారేసరికి మూడు రోడ్ల కూడలి మధ్యలో క్షుద్ర పూజలు చేసిన వస్తువులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని గమనించిన స్థానికులు హడలిపోతున్నారు. నాగ పంచమి రోజున అతీత శక్తుల కోసం క్షుద్ర పూజలు చేసి ఉంటారని కొంతమంది భావిస్తుంటే, ఎవరి మీద అయినా కక్షతోనో లేక ఆధిపత్యం కోసమో ఈ పూజలు జరిగి ఉండొచ్చని మరికొందరు అనుకుంటున్నారు. ఎటువైపు నుంచిఎవరికి ముప్పు వస్తుందో అని మూఢ నమ్మకాలు ఉన్నవారు భయపడుతుంటే కొందరు యువకులు మూడు రోడ్ల కూడలిలో పెట్టి ఉంచిన క్షుద్ర పూజల వస్తువులను తగలబెట్టేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఇలాంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చైతన్యం కలిగించి ఇలాంటి మూఢనమ్మకాల క్షుద్ర పూజలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# అప్పుడు రెచ్చిపోయారు..

## ఇప్పుడు అనుభవిస్తున్నారు

గుంటూరు, జూలై 31,అధికారం ఉన్నప్పుడు ఎవరూ విర్రవీగ కూడదు. పదవుల కోసమో.. పైవాళ్ల ప్రాపకం కోసమో వీధుల్లో రౌడీల్లాగా వ్యవహరిస్తే ప్రభుత్వం మారిన తర్వాత ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు. ఇందుకు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ ఒక ఉదాహరణ. వైసీపీ అధికారంలో ఉండగా తురకా కిషోర్ చెలరేగిపోయాడు. పల్నాడు పర్యటనకు వచ్చిన నాటి టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావు వచ్చినప్పుడు తురకా కిషోర్ వాళ్ల వాహనంపై దాడికి దిగారు. దీంతో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ గా పదవి లభించింది. నాలుగేళ్లు హ్యాపీనే. తర్వాతే తురకా కిషోర్ కు కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నెలలుగా జైలులోనే ఉన్నారు. తురకా కిషోర్ మాజీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడు. అయితే పిన్నెల్లికి ఓటమి లేదని భావించి తురకా కిషోర్ రెచ్చిపోయాడు. అందులోనూ వైసీపీ అధికారంలో ఉండటంతో తానే ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్ లాగా వ్యవహరించాడు. అంతటితో ఆగలేదు. నియోజకవర్గంలోని అనేక మంది టీడీపీ నేతలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుడు హ్యాపీగానే ఉంది. అధికారం ఉన్నప్పుడు ఆల్ ఈజ్ వెల్. కానీ ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి పాలు కావడంతో పాటు పార్టీ కూడా అధికారం కోల్పోవడంతో తురకా కిషోర్ పై వరస కేసులు నమోదవుతున్నాయి. ఎక్కడెక్కడి వారో వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు.

# సింగపూర్ పైనే ఆశలన్నీ

విజయవాడ, జూలై 31, అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతిని ఒక కొలిక్కి తేవాలని చంద్రబాబు భావిస్తున్నారు. దాదాపు ఏడాది పాటు నిధుల కోసం శ్రమించారు. ఆపై కేంద్ర ప్రభుత్వం కూడా సాయం ప్రకటించింది. దీంతో అమరావతికి నిధులు పోగయ్యాయి. ఈ క్రమంలోనే అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రైవేటు సంస్థలు సైతం సన్నాహాలు ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం నిర్మాణాలు జరిపించేందుకు ముందుకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపరంగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి పనులు ఇక వేగవంతం అయినట్టే.రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటే అమరావతి రాజధాని అనేది ప్రాధాన్యత అంశంగా మారింది. సాధారణ పరిపాలన కొనసాగిస్తూనే అమరావతిని పూర్తి చేయాలన్నది చంద్రబాబుప్లాన్. అదే సమయంలో సంక్షేమ పథకాలను సైతం పారదర్శకంగా అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలన్నది ప్రణాళిక. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి. అమరావతి రాజధాని ఒక రూపం రావాలి. ప్రజలు దానిని గుర్తించాలి. 2029లో కూటమికి మరోసారి అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు దూరంగా ఆలోచన చేస్తోంది అదే. అయితే ప్రతిపక్షాలు మాత్రం వచ్చిన ఏడాదిలోనే అప్పులు పెరిగిపోయాయని ఆరోపిస్తున్నాయి. అభివృద్ధి లేదని చెబుతున్నాయి. కానీ ప్రజల్లో మాత్రం ఆ అభిప్రాయం లేదు. ఎక్కడ వ్యతిరేకత కనిపించడం లేదు. కానీ అసంతృప్తి మాత్రం వ్యక్తమవుతోంది.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఇక ఆగదు. తాజాగా సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. తనతో పాటు ప్రత్యేక బృందాన్ని తీసుకెళ్లారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్న ఆలోచనతోనే ఆయన సింగపూర్ పర్యటనకు వెళ్లారు. అయితే పనిలో పనిగా అమరావతి రాజధానికి కూడా సింగపూర్ బృందం సాయం అడగనున్నారు. గతంలో కూడా అమరావతి రాజధాని లో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యం అయింది. ఇప్పుడు కూడా అమరావతి రాజధాని నిర్మాణంలో సింగపూర్ ను పాలుపంచుకోవాలని ఆయన కోరే అవకాశం ఉంది. మరోవైపు చంద్రబాబు ఆలోచనలను ఇష్టపడే పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఉన్నత రంగాల్లో ఉన్నవారు ఉన్నారు. వారందరిని గతం మాదిరిగా అమరావతి నిర్మాణం కోసం సాయం చేయాలని అడిగితే మాత్రం తప్పకుండా ముందుకు వస్తారు. అయితే అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని.. పి4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదల జీవన ప్రమాణాన్ని పెంచాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. వారికి సాయం చేసేందుకు మాత్రమే బంగారు కుటుంబాలు మార్గదర్శకులు పేరిట ఒక ప్రాజెక్టును రూపొందించారు. పేదలకు సాయం చేసే వీలుగా మార్గదర్శకులు కావాలని మాత్రమే విదేశాల్లో ఉన్న ప్రవాస ఆంధ్రులకు చంద్రబాబు కోరుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కేవలం ప్రభుత్వమే చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అంటే సమాంతరంగా పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమం కొనసాగించనున్నారు అన్నమాట.

వైరల్ గా మారిన 143 కథ

వైసీపీ పాలన గురించి కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయా? సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు టీమ్‌కి తెలిసిన ఆ విషమేంటి? సింగపూర్ ప్రభుత్వాన్ని మనీ డిమాండ్ చేసిందా? అవుననే అంటున్నాయి టీడీపీ వర్గాలు. ఇంతకీ ఏ విషయంలో తెలుసా? అక్కడికే వచ్చేద్దాం. 2014-19 మధ్యకాలంలో ఏపీ రాజధాని అమరావతికి ఉచితంగా మాస్టర్ ప్లాన్ ఇచ్చింది సింగపూర్ ప్రభుత్వం. అంతేకాదు పెట్టుబడులు పెట్టి పనులు మొదలుపెట్టడానికి ముందుకొచ్చింది. అయితే 2019లో టీడీపీ సర్కార్ పడిపోగానే పావులు కదిపింది అప్పటి వైసీపీ సర్కార్. ఆనాడు వైసీపీ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి ఓ లెటర్ పంపించింది. అడ్వాన్స్‌గా రూ. 143 కోట్లు ఇస్తే అమరావతి పనులు సాగుతాయన్నది అందులో ప్రధాన పాయింట్. అమరావతి-సింగపూర్ ప్రాజెక్ట్‌లో వైసీపీ డిమాండ్ చేసిన అడ్వాన్స్ ఇవ్వలేకపోవడంతో ఆ ప్రాజెక్టు నిలిపివేసింది. దానికి రకరకాలుగా కారణాలు చెప్పి అమరావతి నిర్మాణాన్ని గడిచిన ఐదేళ్లు ఆపేసింది వైసీపీ ప్రభుత్వం. ప్రస్తుతం సీఎం చంద్రబాబు టీమ్ సింగపూర్‌లో పర్యటిస్తోంది. అమరావతి విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో చంద్రబాబు టీమ్ సమావేశమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి విషయాలు తెలిసి ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రస్తావించింది టీడీపీ.యూత్ భాషలో 143 అంటే ఐ లవ్ యూ అని.. అదే జగన్ సీక్రెట్ భాషలో అయితే 143 అంటే ఐ లూట్ యూ అంటూ పేర్కొంది. దీని వెనుక ఇంకెన్ని విషయాలు చంద్రబాబు టీమ్‌కి తెలిసిందో తెలీదు.

# స్పోర్ట్స్ న్యూస్

## పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు



పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు. మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ణప్తఠీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.

## విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా



ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు. గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది. స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది. గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0-2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.

## లేని నిబంధనలు అమలు చేస్తున్నారు

### పిచ్ క్యూరేటర్ పై గిల్ విమర్శలు

ద ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టీస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టీస్ లా వేరే ఇతర మైదాన క్యూరేటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టీస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరెటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టిస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టిస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు. అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల క్యూరెటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు. ఆ తర్వాత భారత బ్యాటింగ్ సమయంలోనూ ఇంగ్లాండ్ ఆటగాళ్లు స్లెడ్జింగ్ కు దిగారు. ఇక నాలుగో టెస్టు మాండేటరీ అవర్ తర్వాత మ్యాచ్ ముగిద్దామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రతిపాదించగా, భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తిరస్కరించారు. దీంతో ఇది కూడా వివాదానికి దారితీసింది. మొత్తానికి గత రెండు టెస్టుల నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరేటర్ వివాదం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇక పిచ్ వివాదంపై స్పందించేందుకు బెన్ స్టోక్స్ నిరాకరించడం కొసమెరుపు.



## ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం




ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

## ఇంగ్లాండ్ కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్?

ఇంగ్లాండ్ పర్యటనలో అసలైన సవాలు ద ఓవల్ టెస్టులో ఎదురు కానుందా..? ఈ ప్రశ్నలకు సమాధానం ఔననే తెలుస్తోంది. ఇప్పటివరకు ఎవరూ ఊహించని విధంగా తొలి నాలుగు టెస్టులలో దాదాపు బ్యాటింగ్ కు అనుకూలించిన పిచ్ లనే రూపొందించిన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు.. తొలి సారిగా సీమర్లకు అనుకూలించే వికెట్ ను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లండన్ లోని ద ఓవల్ మైదానంలో పచ్చికతో నిండి ఉంది. మ్యాచ్ ముందు వరకు ఈ పచ్చికను తొలగించే అవకాశం లేనట్లు తెలుస్తోంది. దీంతో ఈ మ్యాచ్ సీమర్లకు అనుకూలించే అవకాశముంది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే తుదిజట్టును ప్రకటించింది. ఇప్పుడు భారత ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉండబోతోందో అని ప్రశ్నలు వేధిస్తున్నాయి. ఇక ఈ సిరీస్ లో తాము కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్ లభించబోతోందని ఇంగ్లాండ్ రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. అయితే గాయం కారణంగా తను ఈ టెస్టులో ఆడటం లేదు. అలాగే జట్టులో నాలుగు మార్పులను కూడా చేశారు. స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ స్థానాల్లో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జామీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్ లను జట్టులోకి తీసుకున్నారు. ఈక్రమంలో స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగుతోంది. జో రూట్, బెతెల్ స్పిన్నర్ బాధ్యతలను మోస్తారు. ఇక ఈ టెస్టులో భాగంగా ఆగస్టు 1న మాజీ క్రికెటర్ గ్రాహం థోర్ప్ కు నివాళీ అర్పించనున్నట్లు ఈసీబీ తెలిపింది. గతేడాది ఆగస్టు 4న డిప్రెషన్, యాంక్జైటీ తదితర అనారోగ్యంతో తను ఆత్మహత్య చేసుకున్నాడు. 1993-2000 వరకు తన కెరీర్ సాగగా ఓవరాల్ గా 100 టెస్టులు ఆడాడు. ఇందులో 6,744 పరుగులు, 16 సెంచరీలు చేశాడు. అలాగే వన్డేల్లో 2380 పరుగులు, 21 ఫిఫ్టీలు నమోదు చేశాడు. ఇక వికెట్ సీమర్లకు అనుకూలిస్తుండటంతో భారత్ కూడా స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే ఆడబోతోంది. నిజానికి తొలి నాలుగు టెస్టుల్లో టీమిండియా స్పిన్ ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లతోనే ఆడింది. ఇందులో జడేజా నాలుగు టెస్టులు ఆడగా, సుందర్ 3 టెస్టులు ఆడాడు. జట్టులో ఏకైక స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బెంచ్ కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచ్ లో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడకుంటే అర్షదీప్ సింగ్ అరంగేట్రం చేయడం ఖాయంగా మారింది. అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాశ్ దీప్ ఆడుతుండగా, మహ్మద్ సిరాజ్ బరిలోకి దిగే అవకాశముంది. సీమర్లకు అవకాశం ఉండటంతో శార్దూల్ ఠాకూర్ కు మరో చాన్స్ లభించవచ్చు. గత మ్యాచ్ లో తన బౌలింగ్ లో విఫలమైనా, బ్యాటింగ్ లో రాణించాడు. ఏదైమనా టీమిండియా ఫైనల్ లెవన్ షరామాములుగానే టాస్ తర్వాత తెలుస్తుంది. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.




## ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్

ఇంగ్లాండ్?తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం. అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్?లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్?లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్?లో మహమ్మద్ సిరాజ్?తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్?గా బుమ్రానే కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తో ఓవల్ వేదికగా జరగనున్న ఐదో టెస్టు టీమ్ ఇండియాకు అత్యంత కీలకంగా మారింది. ఎందుకంటే 2-1తో ఆతిథ్య జట్టు సిరీస్ లో ముందంజలో ఉంది. ఓవల్?లో జరగబోయే టెస్టులో గెలిస్తేనే సిరీస్ సిరీస్ సమం అవుతుంది. లేదంటే ఒకవేళ డ్రా అయినా, టీమ్ ఇండియా ఓడినా సిరీస్ ఇంగ్లీష్ జట్టులో ఖాతాలో పడిపోతుంది. ఇలాంటి కీలక మ్యాచ్?కు బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు ఫ్యాన్స్?ను కలవరపెడుతున్నాయి.



# కొర్రలు ఈ సమస్యలు ఉన్నవారు తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు..!!



పస్తుత కాలంలో చాలా మంది జీవన శైలిలో మార్పు కనిపిస్తోంది. ఆహార అలవాట్లు మార్చేసి.. ఆరోగ్యం పైన శ్రద్ధ చూపుతున్నారు. మిల్లెట్లకు ప్రాధాన్యత పెరుగుతోంది. చిరు ధాన్యాల్లో దేనికదే ప్రత్యేకత కలిగి ఉంది. అందు కొర్రలు..వీటినే బ్రౌన్ టాప్ మిల్లెట్స్ అని ఆంగ్లంలో పిలుస్తారు. అందు కొర్రలు మనకు అనేక పోషకాలను అందించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలు లభించేలా చేస్తాయి. అందు కొర్రలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మధుమేహ వ్యాధి గ్రస్తులతో పాటుగా ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్లు.. కొర్రలతో అనేక ఆరోగ్యకరమై ప్రయోజనాలు ఉన్నాయి. అండుకొర్రలను 100 గ్రాములు తింటే మనకు సుమారుగా 300 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. అండుకొర్రల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇది జీర్ణక్రియను పెంపొందిస్తుంది. పేగుల్లో మలం కదలికలను నియంత్రిస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. అండుకొర్రలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ మొత్తం శుభ్రంగా మారుతుంది. అండు కొర్రల్లో గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువ. అందువల్ల అండుకొర్రలను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ ఉన్నవారు అండుకొర్రలను తీసుకోవటం ద్వారా మేలు జరుగుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఖనీలివతీవట ఃఎ ఇక, అండుకొర్రలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. వీటిల్లో ఉండే మెగ్నిషియం, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరిగేలా చేస్తాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అండు కొర్రల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం అధికంగా ఉండడం వల్ల ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. క్యాన్సర్ల నుంచి రక్షణను అందిస్తాయి. ఇలా మిల్లెట్లు.. అండకొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడే అవకాశం ఉంటుంది.

# రాత్రిళ్ళు సరిగ్గా నిద్రపోకుంటే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!

నిద్రలేమి.. ఇప్పుడు చాలామంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య. ప్రతీ ఒక్కరూ ప్రతీరోజూ రాత్రి కనీసం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల పాటు అయినా నిద్ర పోవాలి. అయితే నిద్ర లేకపోవటం కారణంగా అనేక ఇతర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా జీవన శైలి వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. నిద్రలేమి సమస్య దైనందిన జీవితంపై చాలా తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. నిద్రలేమితో జీవనశైలి వ్యాధులు ఎవరైతే నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారో వారు మధుమేహం, రక్తపోటు వంటి ఇతర అనారోగ్య సమస్యలను ప్రమాదాన్ని కలిగి ఉ ంటారు. నిద్రలేమి కారణంగా శరీరంలో ఇన్సులిన్ నియంత్రణా సామర్థ్యం ప్రభావితం అవుతుంది. ఇది మధుమేహానికి దారి తీస్తుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది. ఈ అధ్యయనం ప్రకారం 30% భారతీయులలో పెద్దవారు నిద్ర రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇవి వారిలో ఈ ఆరోగ్య సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయని చెప్తున్నారు.




ఈ కారణాలతోనే నిద్రలేమి నిద్రలేమి సాధారణంగా ఒత్తిడి, విపరీతమైన పని గంటలు మరియు అధిక స్క్రీన్ సమయం వలన కూడా కలుగుతుంది. ఈ అంశాలు శరీరంలోని సహజ నిద్ర చక్రాన్ని భంగం చేస్తాయి. నిద్రలేమి కారణంగా దైనందిన జీవితం ప్రభావితం అవుతుంది. ప్రొడక్టివిటీ తగ్గుతుంది. అందుకే నిద్రలేమి సమస్యను అధిగమించటం కోసం నిద్రకు ముందు స్క్రీన్ సమయం తగ్గించుకోవాలి. అలాగే జీవితంలో ఒత్తిడిని, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను చేసుకోవాలి. నిద్రలేమి తగ్గించుకోటానికి ఇలా చెయ్యండి ప్రతి రాత్రి ప్రతీ ఒక్కరూ ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్ర పోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర పోయే ముందు కాసేపు మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు మెడిటేషన్ వంటిది చేస్తే ఇంకా మంచిది. సాధారణ వ్యాయామం మరియు సమతుల్య ఆహారం కూడా ఒత్తిడిని నిర్వహించడంలో, నిద్రను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిద్రలేమి కారణంగా వచ్చే జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుంది. నిద్రలేమి సమస్యను పరిష్కరించకుంటే ప్రమాదంలో ఆరోగ్యం ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా నిద్రకు చాలా ముఖ్యమైన స్థానం ఉంది. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. నిద్రలేమి కారణాలను అర్థం చేసుకోవడంతో పాటు, నిద్రలేమి సమస్యలను పరిష్కరించటం ద్వారా వ్యక్తులు మెరుగైన జీవన విధానం వైపు అడుగులు వేస్తారు. లేదంటే నిద్రలేమి సమస్య జీవితంలో భయంకరమైన జీవనశైలి వ్యాధులకు కారణంగా మారుతుంది. మన ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుంది.

# ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్ల పరిధిపై తెలంగాణ డెంటల్ కౌన్సిల్ స్పష్టత

ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్‌ల (ాఓఈూ) వృత్తి పరిధికి సంబంధించి ప్రజలకు తెలంగాణ డెంటల్ కౌన్సిల్ అవగాహన కల్పిస్తోంది. ఫేషియల్ సౌందర్య ప్రక్రియలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయుటానికి ఓరల్,మాక్సిలోఫేషియల్ సర్జన్‌లకు అర్హత ఉంటుందని కౌన్సిల్ స్పష్టం చేస్తోంది. మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (ఎండీఎస్) కోర్సు రెగ్యులేషన్స్ (3వ సవరణ)కు డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేసిన సవరణల ఆధారంగా తెలంగాణ డెంటల్ కౌన్సిల్ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తోంది. డీసీఐ చేసిన సవరణలను నోటిఫికేషన్ నం. ఆఇ-87(3)-2019 ద్వారా 2019 ఆగస్టు 26 న భారతదేశ గెజిట్‌లో ప్రచురించడం జరిగింది. డీసీఐ నిబంధనల ప్రకారం, ఓరల్-మాక్సిలోఫేషియల్ సర్జన్లు అనేక రకాలైన ప్రక్రియలను నిర్వహించడానికి శిక్షణ పొందుతారు. వీటిలో: -మైనర్ ఓరల్ సర్జరీలు. -సాఫ్ట్ టిష్యూ గాయాలు, పగుళ్లు, తుపాకీ గాయాలు, యుద్ధ గాయాలు, తల, మెడ ప్రాంతంలోని క్యాన్సర్‌లకు చేసే శస్త్రచికిత్సలు. -క్రానియోఫేషియల్ సర్జరీ. -దవడలు, ముఖంలో సౌందర్య లోపాలను శస్త్రచికిత్స ద్వారా సరిచేయడం. -చర్మపు గ్రాఫ్ట్ హార్వెస్టింగ్. -నడుం, పక్కటెముక, పుర్రె, దిగువ కాలు ఎముక గ్రాఫ్ట్ హార్వెస్టింగ్ సర్జరీలు. -దవడ కీలు సర్జరీ. -ముక్కు రూపాన్ని, లోపాలను సరిచేసే సర్జరీలు. -పుర్రె బేస్ సర్జరీలు: కొవిడ్19 మహమ్మారి వ్యాపించిన సమయంలో బ్లాక్ ఫంగస్ (మ్యూకోర్మైకోసిస్) ఇన్ఫెక్షన్లను తొలగించి ప్రాణాలను రక్షించడంలో మాక్సిలోఫేషియల్ సర్జన్లు కీలక పాత్ర పోషించారు. -మాక్సిలోఫేషియల్ ప్రాంతంలో న్యూరాలజికల్ సమస్యలు. -ట్రాకియోస్టోమీలు నిర్వహించడం. -గాయాల లేజర్ సర్జరీ, క్రయోసర్జరీ. -సౌందర్య ముఖ శస్త్రచికిత్స : ముఖ చర్మం, అంతర్లీన ముఖ కండరాలు, ఎముక, కనురెప్పలు, బాహ్య చెవికి సంబంధించిన చికిత్సలు. మొటిమల మచ్చలు, ఫేస్‌లిఫ్ట్, బ్లెఫారోప్లాస్టీ, ఓటోప్లాస్టీ, ఫేషియల్ బోన్ రీకాంటౌరింగ్ మొదలైన వాటికి చేసే శస్త్రచికిత్సలు. ంశ్రీబనీ ఖీవజీట "గుండెపోటు రావటానికి ముందు ఆడ,మగవారి ముఖంలో ఈ మార్పులు" అలాగే సౌందర్య, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియల కోసం ఓఎంఎఫ్‌ఎస్ నిపుణుల అర్హతను ధృవీకరిస్తూ డీసీఐ కూడా పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. అర్హత కలిగిన ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్లు క్రానియోమాక్సిలోఫేషియల్ ప్రాంతంలో సౌందర్య శస్త్రచికిత్సా విధానాలను నిర్వహించగలరని ధృవీకరించింది."హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్"ను ఎండీఎస్-ఓరల్ మాక్సిలోఫేషియల్ సర్జరీ పాఠ్యాంశాలలో భాగంగా చేర్చాలని బెంగళూరులోని రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు సూచించింది. ఓఎంఎఫ్‌ఎస్ ప్రాక్టీషనర్లు సౌందర్య, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియలను చేపట్టడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. వారి అర్హతలు, సామర్థ్యాలను పునరుద్ఘాటించింది. ఈ నేపథ్యంలో డీసీఐ ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందిన, సరిగ్గా నమోదు చేసుకున్న ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్లు ముఖ సౌందర్య ప్రక్రియలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను నిర్వహించడానికి పూర్తిగా అర్హులని తెలంగాణ డెంటల్ కౌన్సిల్ ధ్రువీకరిస్తుంది. ఈ విషయానికి సంబంధించి డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా సంబంధిత రాష్ట్ర డెంటల్ కౌన్సిల్స్ మినహా మరే ఇతర సంస్థలు, కౌన్సిల్‌లు లేదా సంస్థల నుండి వచ్చే ప్రకటనలు చూసి ప్రజలు తప్పుదోవ పట్టవద్దని తెలంగాణ డెంటల్ కౌన్సిల్ సూచిస్తోంది. తెలంగాణ డెంటల్ కౌన్సిల్ గురించి: తెలంగాణ డెంటల్ కౌన్సిల్ అనేది డెంటిస్ట్స్ చట్టం, 1948 ప్రకారం స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన అథారిటీ. తెలంగాణ రాష్ట్రంలో దంత వైద్య నిపుణుల నియంత్రణకు ఇది బాధ్యత వహిస్తుంది.




# గుండెపోటు రావటానికి ముందు ఆడ,మగవారి ముఖంలో ఈ మార్పులు




గుండె పోటు సమస్య ఇప్పుడు అత్యంత తీవ్రమైన సమస్యగా మారుతుంది. గుండెపోటు బారిన పడి చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఈ సమస్య రావడానికి ముందు కొన్ని లక్షణాలను చూపిస్తుంది. గుండెపోటును గుర్తించడం సమయానికి వైద్య జోక్యానికి కీలకం కావచ్చు. గుండెపోటుకు ఛాతి నొప్పి సాధారణ లక్షణం అయినప్పటికీ, మరికొన్ని సంకేతాలు కూడా గుండెపోటుకు కారణం కావచ్చు. పురుషులలో గుండెపోటుకు ముందు ముఖంలో కనిపించే సంకేతాలు పురుషులు మరియు మహిళలు ఇద్దరూ గుండెపోటు సమయంలో కొన్ని ముఖ సంకేతాలను కలిగి ఉంటారు. ఈ సూచనలను అర్థం చేసుకోవడం ద్వారా త్వరితగతిన వైద్య సహాయం పొందడంలో ఇది దోహదం చేస్తుంది. పురుషులలో గుండెపోటుకు ముందు ముఖ సంకేతాలు కొన్ని గుండెపోటును గుర్తించటంలో దోహదం చేస్తాయి. పురుషుల ముఖం అలసిపోయినట్టు శారీరక శ్రమ ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తుంది. ముఖంలో ఈ లక్షణాలు ఉంటే గుండెపోటు రావటం ఖాయం ముఖంపై చెమట పట్టడం కనిపిస్తుంది. ఈ అకస్మాత్తుగా వచ్చే చెమట గుండెపోటుకు సంకేతంగా చెప్పవచ్చు. పసుపు లేదా బూడిద రంగు రంగుతో ముఖం పాలిపోయినట్లుగా ఉండవచ్చు. కొంతమంది పురుషులు కళ్ల చుట్టూ లేదా పెదవుల చుట్టూ వాపు గమనించవచ్చు. ఇది గుండె సమస్యను సూచించవచ్చు. మహిళలలో గుండెపోటు ముందు ముఖంలో ఈ లక్షణాలు మహిళలు పురుషులతో పోలిస్తే భిన్నమైన ముఖ లక్షణాలను కలిగి ఉంటారు. వారు మెడ లేదా భుజాల నుండి వ్యాపించే దవడ నొప్పిని కలిగి ఉంటారు. ఈ అసౌకర్యం తరచుగా దంత సమస్యలుగా కూడా కనిపించవచ్చు కానీ దవడ నుండి తీవ్రంగా మారుతుంది. మహిళలు కళ్ల చుట్టూ లేదా చెంపల చుట్టూ వాపు కలిగి ఉండవచ్చు. మహిళలలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మలబద్ధకం, తలనొప్పి వంటి సంకేతాలు గుండెపోటుకు లక్షణాలుగా చెప్పవచ్చు. ఈ లక్షణాలు ముఖంలో కనిపిస్తే జాగ్రత్త ఇవి మాత్రమే కాక వీపు, మెడ, దవడ, కడుపులో నొప్పి వంటి లక్షణాలు, కళ్ళు, ముఖం, కాళ్ళు వాపు, తల తిరగడం వంటి లక్షణాలు కూడా గుండెపోటు ముందు కనిపించే లక్షణాలుగా చెప్పవచ్చు. ఈ లక్షణాలు గనుక ఉంటే ప్రారంభ హెచ్చరికలు గా గుర్తించి జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.

# ఒంటరితనం కోరుకుంటున్న మహిళలు ..ఎందుకో తెలుసా..?

గతంలో వివాహం, కుటుంబం లేకుండా జీవితాన్ని ఊహించుక డం కూడా కష్టం. కానీ ఆధునిక సమాజంలో, ముఖ్యంగా మహిళల్లో, ఈ ఆలోచనలో గణనీయమైన మార్పు వస్తోంది. ప్రస్తుత కాలంలో చాలా మంది మహిళలు వైవాహిక బంధం కంటే ఒంటరి జీవితమే మేలు అని భావిస్తున్నారు. ఈ ట్రెండ్ రోజురోజుకు పెరుగుతోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, నేటి మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉ ంటున్నారు. వారి కెరీర్‌కు ప్రాధాన్యత ఇస్తూ, తమ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వివాహం అనేది తమ స్వేచ్ఛకు, వ్యక్తిగత ఎదుగుదలకు అడ్డుగా మారవచ్చని వారు భావిస్తున్నారు. '



అంతేకాకుండా, వివాహ సంబంధాలలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సర్దుబాట్లు, గొడవలు చాలా మందికి అలసటను కలిగిస్తున్నాయి. అత్తమామల సమస్యలు, నిరంతరం అంచనాలతో కూడిన జీవితం, గృహ హింస వంటివి వివాహంపై వారి నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఒంటరిగా ఉండటం వల్ల తమ ఇష్టానుసారం జీవించవచ్చని, తమ సమయాన్ని, శక్తిని తమ కోసం ఉపయోగించుకోవచ్చని వారు నమ్ముతున్నారు. సామాజిక నిబంధనలు మారుతున్న ఈ కాలంలో, ఒంటరి మహిళలపై గతంలో ఉన్న ఒత్తిడి తగ్గింది. సంతోషంగా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి వివాహం తప్పనిసరి కాదనే భావన బలపడుతోంది.




# ‘కింగ్డమ్’ రివ్యూ: విజయ్ ఖాతాలో బ్లాక్‌బస్టర్ పడిందా?




విజయ్ దేవరకొండ ‘కింగ్డమ్’ సినిమా కోసం ఆయన అభిమానులే కాదు పరిశ్రమ కూడా ఆసక్తిగా ఎదురుచూసింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ కాన్వాస్‌లో ఈ సినిమాని నిర్మించింది. జెర్సీతో ఆకట్టుకున్న గౌతమ్ తిన్ననూరి ఈసినిమాకిదర్శకుడుకావడం, విజయ్ ఎన్నడూ లేని రగ్గడ్ లుక్‌లో కనిపించడం, ఖచ్చితంగా సినిమాని థియేటర్స్‌లో చూడాలనిపించే ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మరి అంచనాలను ‘కింగ్డమ్’ అందుకుందా? విజయ్ ఖాతాలో మరో విజయం పడిందా? రివ్యూలో చూద్దాం.

కథ:సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. సూరి అన్న శివ (సత్యదేవ్). అనుకోని కారణాల వల్ల శివ చిన్నప్పుడే ఇల్లు వదిలి వెళ్లిపోతాడు. తన అన్న కోసం సూరి వెదుకుతూనే ఉంటాడు. ఓ సందర్భంలో సూరి తన పై అధికారిపై చేయి చేసుకుంటాడు. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు సూరికి ఓ మిషన్ అప్పగిస్తారు అధికారులు. అండర్ కవర్ ఏజెంట్‌గా మారి శ్రీలంకలో వున్న ఓ గ్యాంగ్‌ని అదుపులోకి తీసుకోవాలి. ఇదీ ఆ మిషన్. ఇలా చేస్తే సూరికి తన అన్నని కలిసే అవకాశం దొరుకుతుంది. ఈ మిషన్‌కి ఒప్పుకున్న సూరి శ్రీలంక పయనం అవుతాడు. తర్వాత ఏం జరిగింది? అసలు శివ లంకకి ఎందుకు వెళ్లాడు? అక్కడ ఎలాంటి పనులు చేస్తున్నాడు? అన్న కోసంవెళ్లిన సూరికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఇదంతా మిగతా కథ.

కథా విశ్లేషణ:ఒక సైనికుడు తన ప్రజలను రక్షించడానికి రాజుగా మారిన కథ ఇది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ కథను రొటీన్‌గా కాకుండా బలమైన ఎమోషన్ డ్రామాకు పెద్దపీట వేస్తూ నడిపిన విధానం ఆసక్తికరంగా ఉంది. డెబ్బై ఏళ్ల క్రితం శ్రీకాకుళం తీర ప్రాంతంలో తన తెగ ప్రజలను రక్షించడానికి బ్రిటిష్ వారితో యుద్ధం చేసిన ఓ నాయకుడి పాత్రను పరిచయం చేస్తూ ‘కింగ్డమ్’ కథను మొదలుపెట్టిన తీరు ప్రేక్షకుడిని ఆరంభంలోనే కథలో లీనమవ్వేలా చేసింది. ఆ తర్వాత సూరి తన అన్న కోసం పడే తాపత్రయంలో ఎమోషన్ బాగా కుదిరింది. కథ శ్రీలంకకి షిఫ్ట్ అయిన తర్వాత మరింత ఆసక్తికరంగా మారుతుంది. జైల్లో జరిగే ఫైట్, సూరి శివని కలిసే సన్నివేశాన్ని దర్శకుడు తీర్చిదిద్దిన తీరు మెప్పిస్తుంది. ఈ కథకు బలమైన ఇంటర్వెల్ బ్యాంగ్ దొరికింది. గోల్డ్ స్మగ్లింగ్ ఎపిసోడ్, ఆ తర్వాత నావీ అధికారుల నుంచి గోల్డ్ దొంగతనం, సీక్రెట్ కోడ్ రివీల్ చేయడం? ఈ సీక్వెన్స్‌లు ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచడమే కాదు ద్వితీయార్థంపై ఉత్కంఠను పెంచుతాయి. ఫస్ట్ హాఫ్‌ని బలమైన ఎమోషనల్ డ్రామాగా నడిపిన దర్శకుడు సెకండ్ హాఫ్ మరింత పట్టుతో నడిపే ప్రయత్నం చేశాడు. అన్నదమ్ముల మధ్య వుండే ఒక సీక్రెట్ ఫ్లాష్‌బ్యాక్‌ని రివీల్ చేసిన విధానం బావుంది. ప్రీక్లైమాక్స్‌లో వచ్చే సన్నివేశాలు బలమైన క్లైమాక్స్‌కి పునాది వేశాయి. రక్షకుడైన నాయకుడి కోసం ఎదురుచూస్తున్న ఓ తెగ ప్రజలు తమ రాజు ఎన్నుకోవడం, అంతకుముందు జరిగిన మారణహోమం సెకండ్ పార్ట్‌పై మరిన్ని అంచనాలను పెంచాయి.

నటీనటులు గురించి:విజయ్ దేవరకొండ సూరి పాత్రను పోషించిన తీరు అద్భుతం. తనకు ఎంత బలమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉందో ఈ సినిమాతో మరోసారి రుజువైంది. శ్రీలంక వెళ్లిన తర్వాత తన క్యారెక్టర్ ట్రాన్స్‌ఫర్మేషన్ అన్‌బిలీవబుల్‌గా ఉంది. ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టాడు. దాదాపు సినిమాను తన భుజాలపై మోసుకొచ్చాడు. సత్యదేవ్ ఈ కథకు ప్లస్ అయ్యాడు. తన కళ్లలో చక్కని ఎమోషన్స్ పలికించాడు. జైల్లో తొలిసారి కలుసుకున్న సన్నివేశంలో ఇద్దరి నటన నెక్స్ట్ లెవల్‌లో ఉంది. భాగ్యశ్రీ పాత్ర కీలకమైనదే కానీ ఆమె పాత్ర ప్రాధాన్యతను సెకండ్ పార్ట్ కోసం అన్నట్టుగా దాచారు. అందుకే ఆ పాత్ర అంతగా కనెక్ట్ కాదు. మలయాళ నటుడు వెంకటేష్ సైకో విలనిజం చూపించాడు. అయ్యప్ప శర్మతో పాటు మిగతా పాత్రలు పరిధి మేర ఉన్నాయి.

టెక్నికల్‌గా:సాంకేతికంగా సినిమా ఉన్నంతగా ఉంది. శ్రీలంక బ్యాక్‌డ్రాప్, అన్నీ రియల్ లొకేషన్లు తీసిన సీన్స్ నేచురల్ ఫీలింగ్ కలిగిస్తాయి. అనిరుధ్ నేపథ్య సంగీతం కథను ఎలివేట్ చేసింది. పవర్ ప్యాక్డ్ మ్యూజిక్ ఇచ్చాడు. ప్రొడక్షన్ డిజైన్ టాప్ లెవల్‌లో ఉంది. దర్శకుడు సినిమాను చాలా రిచ్‌గా తీర్చిదిద్దాడు. వరల్డ్ బిల్డింగ్ చాలా బావుంది. నిర్మాతలు పెట్టిన ఖర్చు తెరపై కనిపించింది. రొటీన్‌గా కాకుండా ఒక బలమైన యాక్షన్ డ్రామా చూడాలనుకునే ప్రేక్షకులు ‘కింగ్డమ్’ను చక్కగా ఆస్వాదిస్తారు.




# మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకు పోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. “నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు.?” అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్ సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది. అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్ ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.

# తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం



నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ ‘బ్రహ్మాస్త్రం‘ విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. ‘కోపం లేకుండా స్పష్టంగా‘ అంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. “ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది“ అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ – స్టైల్ –ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం–నా భర్త– పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు. “ధైర్యంగా ఉండటం అంటే అగౌరవంగా ఉండటంతో సమానం కాదు... నేను ఆనందించే రీతిలో దుస్తులు ధరించడం అంటే నేను నా విలువలను కోల్పోయానని కాదు“ అని తన స్వభావాన్ని వివరించారు అనసూయ. తన జీవితాన్ని ఎవరూ అనుసరించకూడదని, జీవన విధానంపై ఎవరూ తీర్పు చెప్పకూడదని పేర్కొన్నారు. ఎటాక్ చేయకుండా జీవన వైరుధ్యాలను అంగీకరించడం నేర్చుకుంటే, మరింత శాంతియుతంగా సహజీవనం చేయగలం.. నేను ఎల్లప్పుడూ ఇతరులపై గౌరవాన్ని కొనసాగిస్తూ గర్వంగా, ప్రేమగా జీవిస్తూనే ఉంటాను.. అని అన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ జర్నలిస్ట్ ఇద్దరు పిల్లలకు తల్లి అయిన అనసూయ దుస్తుల గురించి షోలో వ్యాఖ్యానించారు. టీవీ షోలలో అలాంటి దుస్తులు ధరించడం తగునా? అంటూ విలువలను ప్రశ్నించారు. కొడుకుల ముందే ట్రోలింగ్ కు గురయ్యేలా దుస్తులు ధరిస్తున్నారని కూడా విమర్శించారు. ఆ తర్వాత అనసూయ నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ ఇలా లేఖ రూపంలో వెలువడింది. అనసూయ తదుపరి ‘హరిహర వీరమల్లు‘లో కనిపించనుంది. ‘రజాకార్‘ అనే చిత్రంలోను నటిస్తోంది.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**